COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 11 జూలై, 2022.

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి రాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతునివ్వడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ గర్హిస్తున్నది. తెలుగుదేశం తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని కోరుతున్నది.

రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విభజన హామీలు అమలు చేయకుండా బిజెపి రాష్ట్రానికి ద్రోహం చేసింది. ఆదివాసీల హక్కులు, చట్టాలను నీరుగారుస్తూ మరోవైపు గిరిజన అభ్యర్థి పేరుతో ఓట్లు అడగడం అంటే గిరిజనులను, దేశ ప్రజలను మోసగించడమే. తెలుగుదేశం 2014 ఎన్నికలకు ముందు బిజెపి పట్ల తీసుకున్న వైఖరిని కొనసాగించకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి రాష్ట్రపతి అభ్యర్థిని ఎందుకు బలపరుస్తున్నదో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి.

రాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వైసిపి మద్దతు అడగలేదని చెబుతున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతూ మరోవైపు బిజెపి అడగనప్పటికీ భేషరతుగా రాష్ట్రపతి అభ్యర్థికి వైసిపి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు. పార్లమెంటు ఎన్నికల్లో 25 సీట్లు ఇస్తే ప్రత్యేకహోదా తెస్తామని వైసిపి హామీ ఇచ్చింది.

రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి పార్టీలు ఇద్దరూ రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టి ఇద్దరూ కలిసి నిస్సిగ్గుగా బిజెపి అభ్యర్థికి మద్దతు ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రజలందరూ వ్యతిరేకించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

పార్లమెంటు, అసెంబ్లీ సభ్యులు తమ పార్టీలపై ఒత్తిడి తెచ్చి బిజెపికి వ్యతిరేకంగా నిలబడాలని సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి